RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 147 పేజీలు - 08 శుక్రవారం 24 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక





కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు

కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరి చర్యలు

సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం

మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు

వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు

సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం

వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ మిగతా2లో...

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం


మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం

ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం

నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**తొలి అక్షరం/కోల్‌కతా,ఏప్రిల్ 23 :** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో మిగతా2లో...





## ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు

వాహనాలు ఢీకొనడంతో మంటలు

చెలరేగి 11మంది సజీవ దహనం

## రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ

పార్టీ సంస్థాగత నిర్మాణాపైనా చర్చ

నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన





## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/గజ్వేల్,ఏప్రిల్ 23:** సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ మిగతా2లో...

# పోలింగ్ ప్రశాంతం

● తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ ● బెంగాల్‌లో ఘర్షణలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తం ● ఓటేసిన సినీతారలు, ప్రముఖులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :** తమిళనాడు, పశ్చిమ బెంగాల్(తొలివిడత) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. గతంతో పోల్చితే పశ్చిమబెంగాల్‌లో 91.35 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదైంది. చెన్నైలో 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్టు మిగతా2లో...

## హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు







## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం

ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23 :** తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం మిగతా2లో...

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మిగతా2లో...

## ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు







## వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** విశ్వవిద్యాల యాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. గురువారం లోక్‌భవన్‌లో వర్సిటీల వీసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ప్రభుత్వం కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్ర మాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, మిగతా2లో...

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటు దారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయా లి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. పీఏసీఎస్ ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని తెలిపారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు,





మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్‌కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

## రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్వేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**తొలి అక్షరం/లక్నో,ఏప్రిల్ 23:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. అప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.తమిళనాడులో 234 స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుటుంబసభ్యులతో వచ్చి ఓటు వేశారు. సినీతారలు, ప్రముఖ రాజకీయ నాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్, టీవీకే అధినేత విజరు తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. **పశ్చిమబెంగాల్‌లో అక్కడక్కడ ఉద్రిక్తతలు** పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తత, అశాంతి నెలకొన్నట్టు వార్తలు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలకు, ఏయూజేపీ వ్యవస్థాపకుడు హుమాయున్ కబీర్‌కు మధ్య ఘర్షణ జరిగింది.సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్య కర్తల మధ్య వేర్వేరు ఘర్ష ణలు జరిగినట్టు సమా చారం. కుమార్ గంజ్‌లో తన పోలింగ్ ఏజెంట్లను పలు బూత్‌ల నుంచి తొల గించారని బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్ ఆరోపిం చారు.తనపై దాడి జరిగిం దనీ ఆయన పేర్కొన్నారు.

## హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 23:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

## ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందిం చారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిప డ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికు లతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటు న్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

(మొదటి పేజీ తరువాయి)

(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

## వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య, పరిశోధనలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఆయా వర్సిటీల వీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన 8వ వార్డు కౌన్సిలర్ అల్లం శ్యామల శ్యామ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 23:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం స్థానిక కౌన్సిలర్ అల్లం శ్యామల శ్యామ్, మున్సిపల్ చైర్మన్ తునం శ్రావణ్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ వి.శ్యామ్ సుందర్ కు వినతిపత్రం అందజేశారు. వార్డులోని ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్తూ,ఈ క్రింది పనులను తక్షణమే చేపట్టాలని వారు కోరారు.వార్డులో డ్రైనేజీల ఎత్తును పెంచడం మరియు డ్రైనేజీ సౌకర్యం లేని చోట్ల కొత్తగా నిర్మించడం.సిసి రోడ్లు: అవసరమైన చోట కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం.విద్యుత్ దీపాలు: వార్డులో చీకటిని పోగొట్టేందుకు కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం.ఈ కార్యక్రమంలో వార్డు ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు. వినతి పత్రంపై స్పందించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు

# మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్‌కు సన్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 23:** ఇటీవల ఎన్నికైన తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ లను శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్,సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర కోశాధికారి కార్యదర్శి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం సగర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్రవంతి సగర, మారుతి సగర, హరికిషన్ సగర లు శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతురాలు, సగర బిడ్డ చిన్న వయసులో మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం సగర కులానికి గర్వకారణమని అన్నారు. ప్రజా సేవలో ముందుండి మంచి ప్రజా ప్రతినిధిగా గుర్తింపు తీసుకురావాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ మాట్లాడుతూ తమను సగర రాష్ట్ర కమిటీ, సగర కులస్తులు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు.

## ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీ శంకర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతినిరాష్ట్ర పండుగగా‘‘ప్రకటించినరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీ శంకర్.ప్రతి సంవత్సరం “వైశాఖ శుక్ల పక్ష దశమి“ నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే ఈ వేడుకలను నిర్వహిస్తుంది.ఈ ఏడాది ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా జయంతి ఉత్సవాలుఘనంగా జరగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలను అధికారికంగానిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.శ్రీ వాసవీ మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారికి ఆర్యవైశ్యుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

# రాజకీయ ధురందరుడు నాదెండ్ల భాస్కరరావుకు ఘన నివాళి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్23:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజకీయ ఉద్దండుడు నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి తీవ్ర సెంతాపాన్ని వ్యక్తం చేశారు.గురువారం శ్రీనివాసరావు తోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ.. రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావుది ఒక ప్రత్యేక శైలి అని కొనియాడారు.ప్రత్యర్థులపై ఎత్తుకు పైఎత్తులు వేయడంలో ఆయన దిట్ట అని, న్యాయవాదిగా ప్రస్థానాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం ఒక సంచలనమని పేర్కొన్నారు. **పితృ వియోగం:** జనసేన అగ్రనేత నాదెండ్ల మనోహర్ పితృ వియోగం పట్ల ఆళ్ళ హరి విచారం వ్యక్తం చేశారు.ఈ కష్ట సమయంలో మనోహర్ కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపు సాంబశివరావు,జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా,కోలా అంజి,వడ్డే సుబ్బారావు, నండూరి సుబ్బారావు,స్టూడియో బాలాజీ,ఇల్లా చిరంజీవి,జక్కా రాఘవులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# విజిలెన్స్ అడిషనల్ ఎస్పీని కలిసిన ‘తొలి అక్షరం‘ ఎడిటర్ పస్తం సైదులు



**తొలి అక్షరం రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఏప్రిల్23:** వరంగల్,ఖమ్మం, భద్రాచలం జిల్లాల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్. శ్రీనివాస్ రావు ని ‘తొలి అక్షరం‘ తెలుగు దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రమాల అరికట్టడంలో విజిలెన్స్ విభాగం పాత్ర,సామాజికాభివృద్ధిలో మీడియా బాధ్యతలపై వీరి మధ్య చర్చ జరిగింది. **స్నేహపూర్వక వాతావరణం:** అత్యంత స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న అధికారులకు మీడియా ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని సైదులు పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ రావు సైతం తమ విధుల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తామని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# రికార్డు సృష్టించిన డా. ఎన్. ఇందిర


- 12 గంటల పాటు నిర్విరామంగా 100 హిందీ పాటలు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్23:** ప్రముఖ నేపథ్య గాయని ఆశా భోస్లే జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్ అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో నిర్వహించిన సంగీత విభావరి రికార్డులకెక్కింది.ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ (తెలంగాణ) అధ్యక్షురాలు, ప్రముఖ గాయని డాక్టర్ ఎన్.ఇందిర 12 గంటల పాటు నిర్విరామంగా 100 హిందీ మెలోడీ పాటలను ఆలపించి‘లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్–2026’లో స్థానం సంపాదించారు. తెలంగాణ స్టేట్ కో–ఆర్డినేటర్ ఇసనపల్లి నగేశ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 10 మంది పురుష గాయకులతో కలిసి ఆమె ఈ అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు. **ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారం:** పూర్వ కేంద్ర విద్యుత్,వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ ఎన్.ఇందిరకు వరల్డ్ రికార్డు సర్టిఫికెట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంగీతం పట్ల ఆమెకు ఉన్న మక్కువ, పట్టుదల అభినందనీయమని కొనియాడారు. ఈ సంగీత మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఇందిరను అభినందించారు. సభాధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ చంద్రమౌళి, గౌరవ అతిథులు దరువు అంజన్న (తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారు),నిర్మాత జి. విజయ్ కుమార్. ప్రత్యేక అతిథి సినీ నటుడు, ‘మా‘ ఈసీ మెంబర్ డాక్టర్ సి.హెచ్. మణిక్ రావు, ఇతర ప్రముఖులు హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ పివిపి అంజనీ కుమారి, డాక్టర్ శుభప్రద పుల్ల, డాక్టర్ సి.హెచ్. ప్రసన్న, డాక్టర్ ఎం. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కోరుప్రోలు హరినాథ్, సినీ హీరో రమాకాంత్, బసరం భీమ్ రావు, వెంకట్ రావు, ఠాగూర్ సురేష్, రవికిరణ్ లు పాల్గొన్నారు. **కృషికి దక్కిన గుర్తింపు:** మెలోడీ మరియు రొమాంటిక్ పాటలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన డాక్టర్ ఎన్.ఇందిర కృషిని ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ అలూరి విల్సన్, కుమారి వైష్ణవి, కుమారి శృతి షారన్ తదితరులు కొనియాడారు. 12 గంటల పాటు అలసట లేకుండా పాడి రికార్డు సృష్టించిన ఇందిరపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి.

# ఇంధన రంగంలో ఇది ఒక చారిత్రాత్మక మలుపు

- రూ.12,500 కోట్లతో దేశవ్యాప్త ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టులు
- నిరంతర సరఫరా.. నిశ్చింత ప్రయాణం
- ఆర్థిక స్వావలంబన - వినియోగదారుడికి లాభం
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్23:** భారతదేశం ఇంధన స్వయం సమృద్ధి దిశగా వేస్తున్న అడుగుల్లో ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టు ఒక మైలురాయి అని ఎల్పీజీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు అన్నారు.పెట్రోలియం,సహజ వాయు నియంత్రణ బోర్డు చేపట్టిన ఈ విప్లవాత్మక మార్పులపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ప్రతిపాదించిన నాలుగు ప్రధాన కారిడార్లు ముఖ్యంగా చెర్లపల్లి నుండి నాగ్‌పూర్ వరకు,అలాగే దక్షిణ, పశ్చిమ,ఉత్తర,తూర్పు భారతాన్ని కలిపే పైప్‌లైన్లు దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తాయని పేర్కొన్నారు.2030 నాటికి రోడ్డు ట్యాంకర్ల రహిత వ్యవస్థను చూడాలన్న ప్రభుత్వ లక్ష్యం కేవలం ఒక కల కాదు,అది మన భద్రతకు అవసరమైన అనివార్యత.రోడ్లపై ట్యాంకర్ల రద్దీ తగ్గడం వల్ల ప్రమాదాలు నివారించడమే కాకుండా పర్యావరణ కాలుష్యాన్ని కూడా మనం అరికట్టవచ్చు అని ఆయన వివరించారు. పింగళి వెంకటేశ్వర రావు ఈ ప్రాజెక్టులోని ఆర్థిక కోణాలను వివరిస్తూ.. **భారీ పెట్టుబడి:** రూ.12,500 కోట్ల పెట్టుబడితో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి అని వివరించారు. **తగ్గనున్న ఖర్చులు:** రవాణా వ్యయం తగ్గడం వల్ల భవిష్యత్తులో సామాన్య వినియోగదారుడికి తక్కువ ధరకే గ్యాస్ అందే అవకాశం ఉంది అని అన్నారు. **ఉద్యోగ కల్పన:** తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల్లో వేలాది మంది యువతకు ఉపాధి లభిస్తుంది అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రస్తుతం బిడ్డింగ్ దశలో ఉన్నాయని, ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు దీనిపై ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నాయని ఆయన తెలిపారు.ప్రభుత్వం కూడా వీటికి వేగవంతమైన అనుమతులు మంజూరు చేస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ పైప్‌లైన్లు కేవలం గ్యాస్‌ను సరఫరా చేయడమే కాకుండా, అత్యవసర సమయాల్లో ‘స్టోరేజ్ పాయింట్లు‘గా పనిచేసి దేశ ఇంధన భద్రతను కాపాడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారతదేశం గ్యాస్ రవాణా రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ మార్పుకు సహకరించాలని పింగళి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాతి పరుశరాములు గౌడ్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 23:** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కుంకుడు పాముల గ్రామం నుంచి నాతి పరుశరాములు గౌడ్ బొక్క సురేష్ రెడ్డి సమావేశానికి హాజరైనారు. రామన్నపేట మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లివాడ గ్రామం మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి రామన్నపేట పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 23:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల కృష్ణ గౌడ్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి సిరిపురం గ్రామానికి చెందిన సిలువేరు సత్తయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేతరామన్నపేట మండలాధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ మాజీ జెడ్పిటిసిలు పున్న .లక్ష్మీ జగన్మోహన్ జింకల వసంత ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి నిజాంపల్లి మాజీ సర్పంచ్ గుత్తా.నర్సిరెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కొత్తగూడెం సర్పంచ్ బద్దం యాదగిరి యాదమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామిని రమేష్ శంబాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# వడుప్సా జిల్లా కోశాధికారిగా అక్కినపల్లి సతీష్ కుమార్



**తొలి అక్షరం/పర్వతగిరి ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామం లోని విజ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ అక్కినపల్లి సతీష్ కుమార్ వరంగల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం వడుప్సా (ట్రస్మా ) కోశాధికారిగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వరంగల్లో జరిగిన ప్రైవేట్ పాఠశాలల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు కృషిచేసిన ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడిపల్లి వెంకటేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ కాలంలో సంఘం అభివృద్ధికి, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# టెంపుల్ టన్ మేనేజర్ దొడ్డపనేని నాగలక్ష్మిచే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో బాల వికాస నీటి శుద్ధికరణ పథకం ప్రారంభోత్సవ అనంతరం గ్రామ సర్పంచ్ ఊడుగుల అశోక్ ఆధ్వర్యంలో ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ మేనేజర్ దొడ్డపనేని నాగలక్ష్మి తో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ నాగలక్ష్మి మేడం మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే ముఖ్యం అన్నారు. పర్యావరణం పరిరక్షణ కొరకు నాతో మొక్క నాటించడం సంతోషంగా ఉందన్నారు. ముందు తరాలకు ఈ రావిచెట్టు పెరిగి మంచి గాలి నీడను అందిస్తుందనీ సమ్మయ్య కి సేవా భావమును అభినందించారు.

# మహిళల రక్షణే లక్ష్యం

**● అత్యవసర వేళ.. సాంకేతికతతో రక్షణ**

**● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షీ టీమ్ ఎస్సై లక్ష్మణ్ ● కొత్తగూడెం సిఎంఆర్ మాల్‌లో 'షీ టీమ్' అవగాహన సదస్సు**






**తొలి అక్షరం/ రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్23:** మహిళలు, యువతుల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని, ఆపద సమయంలో సాంకేతికతను అందిపుచ్చుకుని అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షీ టీమ్ ఎస్సై లక్ష్మణ్ పిలుపునిచ్చారు.గురువారం స్థానిక సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో షీ టీమ్ ఆధ్వర్యంలో డైల్ 112, టి సేఫ్ యాప్, మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మణ్ మాల్‌లోని మహిళా ఉద్యోగులు, యువతులకు భద్రతా నియమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ కీలక అంశాలను వివరించారు: **డైల్ 112:** ఇది దేశవ్యాప్త అత్యవసర సేవా నంబర్ అని, దీని ద్వారా పోలీస్, ఫైర్, అంబులెన్స్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల సేవలను తక్షణమే పొందవచ్చని తెలిపారు. **టి సేఫ్ యాప్:** ప్రయాణాల్లో మహిళల భద్రత కోసం రూపొందించిన ఈ యాప్ ద్వారా పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, ప్రయాణం సురక్షితంగా సాగేలా పోలీసు యంత్రాంగం మానిటర్ చేస్తుందని వివరించారు. **గౌరవప్రదమైన ప్రవర్తన:** తోటి మహిళా ఉద్యోగులతో వినియోగదారులతో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలని సూచించారు. **షీటీమ్ ఉంది.. నిర్భయంగా ఉండండి:** సమాజంలో ఎదురయ్యే ఈవింగ్ టీజింగ్, వేధింపుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తితే భయపడకుండా షీ టీమ్ నంబర్ 8712682121 కు సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. మహిళా భద్రత పట్ల పోలీసులు తీసుకుంటున్న చొరవను సిబ్బంది అభినందించారు. షీ టీమ్ ఏఎస్సై నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, సిఎంఆర్ షాపింగ్ మాల్ సూపర్వైజర్ సతీష్,మాల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది?

**రామన్నపేటలో జోరుగా మట్టి దందా?**

**పట్టించుకోని అధికారులు?**






**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 23:** రామన్నపేట మండల వ్యాప్తంగా సుమారుగా రోజు 50 నుంచి 100 ట్రిప్పర్లు మట్టి దందా చేస్తున్నాయి. చోటా మోట లీడర్లు కొంతమంది స్థానిక అధికారుల పేరు వాడుకొని స్థానిక ప్రజా ప్రతినిధుల పేరు వాడుకొని. వారి పబ్బం గడుపుతున్నారు. వాస్తవానికి ఒకచోట గుట్ట నుంచి మట్టి తోవాలి అంటే తప్పకుండా రెవెన్యూ అధికారుల పర్మిషన్ . ఆ వెహికల్ స్థానిక మండలంలో తిరుగుతుంది అంటే పొల్యూషన్ అధికారుల పర్మిషన్ ఆర్టీఏ అధికారుల పర్మిషన్ ఉండాలి. అంతా నా ఇష్టం నేనే రాజు నేనే మంత్రి అని ట్రిప్పర్ల ఓనర్లు డ్రైవర్లు అధికారులను వారి గుప్పెట్లో పెట్టుకొని. నేను పలాని వ్యక్తి మనిషిని వారి పేరు వాడుకొని బదనం చేస్తున్నారు తప్ప ఆ వ్యక్తికి ఎలాంటి సంబంధం ఇక్కడ లేదు. కోసమరుపు ఏమనగా దున్నపోతు దూడ పెట్టింది అనగా దానిని దొడ్లో కట్టే అన్నట్టుగా ఇక్కడ లీడర్ల పనితీరు అధికారుల పరిస్థితి ఉండడం చాలా గొప్ప విషయం. నేటికైనా చోట మోట లీడర్లు స్థానిక అధికారులు కండ్లు తెరిచి ప్రభుత్వ పెద్దలను బదనం చేయకుండా పర్మిషన్ ఉంటేనే వెహికల్స్ నడపాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు. రామన్నపేట మండల రెవెన్యూ ఆదాయం ఒక్క లారీకి సుమారుగా 500 నుంచి 1000 నష్టపోతుంది ప్రతిరోజు 50 నుంచి 100 వెహికల్స్ నడవడం ద్వారా రోజు 5000 నుంచి 50 వేల వరకు రెవిన్యూ ఆదాయం నష్టం వస్తుందని నేటికైనా అధికారులు కళ్ళు తెరవాలని రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు **రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి వివరణ పై మండల ప్రజలు అసంతృప్తి**రామన్నపేట మండల వ్యాప్తంగా అక్రమ మైనింగ్ పై జరుగుతున్న వివరాలను స్థానిక రిపోర్టర్లు ప్రశ్నించగా మట్టి పర్మిషన్ మైనింగ్ అధికారులు ఇస్తారని తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపినారు. స్థానికంగా నడుస్తున్న ట్రిప్పర్ల యొక్క మట్టి దందాపై పర్యవేక్షణ చేసే అధికారం ఎమ్మార్వో కి ఉంది అని రిపోర్టర్లు ప్రశ్నించగా స్థానిక ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి ఘూటాయించడం కొసమెరుపు దీనిపై వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మార్వో పై అసంతృప్తి వ్యక్తం చేశారు

# విజ్ఞాన భారతి విద్యాలయంలో మెరిట్ అవార్డుల అందజేత



**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్**





**తొలి అక్షరం/పర్వతగిరి ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో విజ్ఞాన భారతి విద్యాలయం లో పాఠశాల పని దినాలలో చివరి రోజు అయినందున విద్యార్థిని, విద్యార్థులకు 2025- 26 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన వివిధ కేటగిరీల లో ప్రతిభ పురస్కారాలను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా హూ ఇస్ గుడ్ స్పీకర్ కాంటెస్ట్, అదేవిధంగా హూ ఈస్ గుడ్ కర్సివ్ రైటింగ్ కాంటెస్ట్, అటెండెన్స్ లోను, నీట్నెస్ లోను, డ్రెస్ అప్పీరెన్స్, క్లాస్ మెరిట్ లోని వివిధ కేటగిరీలో మెరిట్ అవార్డ్స్ ను అందజేయడం జరిగింది. అదేవిధంగా సంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులచే అలరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పేరెంట్ టీచర్ మీటింగ్ తో పాటు పేరెంట్స్,విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు హెల్పింగ్ క్లబ్ ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయడం బాల్యం నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతినెలా సేవా కార్యక్రమాలకై విరాళాలు అందిస్తున్న చిన్నారులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అక్కెనపల్లి రజిత, పాషా, అశోక్, మహేశ్వరి, కె, సుధాకర్, రమేష్, నవీన్, పీఈటి సురేష్, స్వాతి, సుమలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నిర్ధారణ శిబిరాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలి

**● మండల వైద్యాధికారి గుగులోత్ రవి**



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 23:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో మొబైల్ డిజిటల్ ఎక్సరే ద్వారా టీబీ నిర్ధారణ శిబిరాలు ప్రారంభం అయ్యాయని మండల వైద్యాధికారి గూగుల్ రవి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ'టీబీ ముక్త్ భారత్' (క్షయ రహిత భారత్) లక్ష్యంలో భాగంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండలంలోని పలు గ్రామాల్లో మొబైల్ డిజిటల్ ఎక్సరే వాహనం ద్వారా టీబీ ఉచిత నిర్ధారణ పరీక్షలను గురువారం ప్రారంభించాం అన్నారు టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, పూర్తిస్థాయి చికిత్స అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అత్యాధునిక డిజిటల్ ఎక్సరే సదుపాయం ఉన్న ఈ మొబైల్ వాహనం మరిపెడ మండలంలోని మరిపెడ ఎల్లంపేట, తాళ్లవుకల్, మరియు వీరారం గ్రామాల్లో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఈ శిబిరానికి వచ్చి ఉచితంగా ఎక్సరే పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగా మందులు, పౌష్టికాహారం కోసం ఆర్థిక సహాయం అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, టీబీ సూపర్వైజర్ ఆచార్యులు,ఎక్సరే టెక్నీషియన్ విజయకుమార్ ఏఎన్ఎం అశ్విని, ఆశా కార్యకర్తలు లలిత, జ్యోతి, మంగమ్మ, శ్రీజ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ అనర్తాలపై అవగాహన సదస్సు








**తొలి అక్షరం/మేడిపల్లి/ఏప్రిల్ 22:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ రహిత సమాజం, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. భారత్ ఎన్విరాన్‌మెంట్ క్యాంపస్ మిషన్ నిర్వహిస్తున్న ఎర్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా, విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాల విద్యార్థులు, స్ఫూర్తి ఆర్గనైజేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణంపై పడుతున్న ప్రభావం గురించి వివరించారు. ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హితమైన ప్రత్యామ్నా యాలను ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ అనర్థాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ఉమెన్స్ కాలేజ్ చీఫ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీలత, స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు యాదగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఉపాధ్యాయులు, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 23:** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ కెసిఆర్ హరీష్ రావు పై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అని తెలియజేస్తూ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు పల్లివాడ ఎల్లంకి సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ ఇడం . రాధా శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్కే చాంద్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న నాయకులు బొడ్డు అల్లయ్య పిట్టె కృష్ణారెడ్డి జెట్టి సైదులు జాల అమరేందర్ రెడ్డి బొలుగుల కృష్ణ నల్ల సైదులు బొడ్డుపల్లి రాజు ఆవుల శ్రీధర్ కూనూరు లింగస్వామి అంతటి మల్లేశం ఎండి మోసబ్ శివరాత్రి కుమార్ గాదె లక్ష్మయ్య ఆవుల సత్తయ్య కడారి శివ వరకల మల్లేశం పావిరాల నరసింహ కర్రె శీను పండుగ వెంకన్న మెడబోయిన నరేష్ పోషబోయిన నాగరాజు కోసని అంజయ్య పాల్గొనడం జరిగింది

# పనిచేయని ప్రభుత్వం పంపిణీ వడ్లు పట్టే యంత్రాలు, రైతుల ఇక్కట్లు..




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసిన వడ్లు పట్టే యంత్రం ఉపయోగంలో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన వడ్లు పట్టే యంత్రం ఉపయోగంలో లేకపోవడంతో, బయట ప్రైవేటుగా వడ్లు పట్టే యంత్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతులకు అదనపు ఖర్చులు, సమయ నష్టం కలుగుతోంది. వెంటనే వడ్లు పట్టే యంత్రం వినియోగంలోకి తెచ్చి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు, తద్వారా రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉంటుంది. మరోవైపు, యాదాద్రి భువనగిరి పొరుగు జిల్లాలైన నల్గొండ, సూర్యాపేట తదితర జిల్లాల్లో ఇలా ధాన్యం పట్టే అవసరం లేకుండా వడ్లు ఆరబెట్టి సరైన తేమ శాతం రాగానే వడ్లు తూకం వేసి బస్తాలకు ఎత్తుతారు. ఒక యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ఈ నిబంధన ఎందుకు? అని జిల్లాలోని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకుని ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలి

● గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం

● మునిపంపుల అంగన్ వాడి క్లస్టర్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ దివాస్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 23:** పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందిస్తేనే శక్తివంతంగా తయారవుతారని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మునిపంపుల అంగన్వాడి సెక్టార్ పరిధిలో పోషణ పక్వాడ దివాస్ సందర్భంగా పిల్లలు, గర్భిణీలు బాలింతలకు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోషకాహారం అంటే ఖరీదైన ఆహారం కాదు అని మన గ్రామాల్లో లభించే పప్పులు కూరగాయలు, పండ్లు, పాలు, ఆకు కూరలు వంటి పదార్థాలు సరైన మోతాదులో తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందని ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించొద్దని గ్రామంలో ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు స్థానికంగా లభించే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి రచ్చ వేణు గ్రామ ఉపసర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, అంగన్వాడీ టీచర్లు బద్రుని సాబేగం,బాదె మంజుల, యాదాసు శోభ, ఏలూరు అనిత, ఆశా వర్కర్లు మామిండ్ల లక్ష్మి, గాదె అలివేలు, ఏఎన్ఎం కార్యకర్తలు, మునిపంపుల సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు,, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

● నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మొక్కజొన్న రైతులకు మద్దతుగా నర్సంపేట ,దుగ్గొండి నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొక్కజొన్న పంటకొనుగోలు మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ లేదు,మక్కాజొన్నా రైతులను రోడ్లపైన వదిలేశారు రైతు నిలదీస్తారని చెప్పి కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు, మండలానికి ఒక సెంటర్ మాత్రమే ప్రారంభిస్తున్నట్టు ,ఫోటోలకు ఫోజులిస్తూ నిప్పుల మీద నీళ్లు చల్లినట్టు ప్రయత్నం చేశారు. ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు క్వింటాలకు 2400 రూపాయలు మద్దతు దరా చెల్లిస్తామని చెప్పగానే ప్రైవేటు ట్రేడర్స్ వారు కూడా ధర పెంచుతారూ అనుకున్నది,ఇప్పుడు రైతులను ప్రభుత్వం పట్టించుకోకుండా చిల్లర ప్రయత్నాలు చేస్తుంది. కొనుగోలు విషయంలో ఎన్ని టన్నులు కొనుగోలు చేశారో దిగుబడి ఎన్ని లక్షల టన్నులు వస్తుందో, ప్రభుత్వానికి ఇప్పటికీ అంచనా లేదు, కొనుగోలు చేసినటువంటి పంటను ఎక్కడ గోదాములలో ఉంచుతారు కూడా తెలియడం లేదు.

# చింత సోమల్లు మృతి పట్ల సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ సంతాపం

కుటుంబ సభ్యులకు పరామర్శ.. పార్టీ అండగా ఉంటుందని భరోసా



**తొలి అక్షరం /పెద్ద వంగర ఏప్రిల్ 23:** పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన చింత సోమల్లు మరణించడం పట్ల గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మృతుని నివాసాన్ని సందర్శించిన ఆయన, సోమల్లు పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. శోకతప్త హృదయంతో ఉన్న చింత నవీన్ మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఏ కష్టం వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు. ఈ నివాళులర్పించిన వారిలో గ్రామ పెద్దలు చింత యాకయ్య, గద్దల యాకయ్య, చింత మహేందర్, చింత మల్లయ్య, గోసంగి బిక్షం తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అవుతాపురం ప్రాథమిక పాఠశాలలో అంబరాన్నంటిన వార్షికోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/పెద్ద వంగర ఏప్రిల్ 23:** పెద్ద వంగర మండలం అవుతాపురం ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ భీమా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హెచ్.ఎం భీమా నాయక్ మాట్లాడుతూ, ఇలాంటి వార్షికోత్సవ వేడుకల నిర్వహణ వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు రావడమే కాకుండా, వారిలో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.రోజంతా సాగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు మరియు పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు చూస్తున్న వారిని మంత్రముగ్ధులను చేశాయి. విద్యాసంవత్సరం పొడవునా చదువులోనూ, ఇతర పోటీల్లోనూ అద్భుతమైన ప్రతిభా పాటవాలు కనబరిచిన విద్యార్థులకు ఈ వేదికపై ఘనంగా బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడంతో పిల్లలు ఎంతో సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రతిభ, రజిత, అంగన్‌వాడీ టీచర్లు సంధ్య, మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అవుతాపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్లాక్ కాంగ్రెస్ పరిధిలోని బూత్ ఇన్చార్జిలను నియమించడంకై చర్యలు

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ పరిధిలోని నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు మరియు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ సర్పంచు లకు తెలియజేయునది ఏమనగా.మూడు మండలాలలో ఉన్న అన్ని బూతులకు, బూత్ ఇన్చార్జిలను నియమించడం కోసం తగు చర్యలు తీసుకోగలరు. ప్రతీ బూత్ కు ఒక ఇన్చార్జిని ఎంపిక చేసి వారి ఫోటో, ఓటర్ ఐడి కార్డు తో ఫార్మ్ నింపి, అతని సంతకాలు చేయించి, అందజేయగలరు. బూత్ లెవెల్ ఏజెంట్ నియామకం మీ గ్రామంలో భూతల ఏజెంట్ బిఎల్ఓ ను పార్టీ ముఖ్యుల ఆధ్వర్యంలో ఎంపిక చేసి మండల కాంగ్రెస్ అధ్యక్షులకు వివరాలు అందజేయగలరు.-అవసరమైన వివరాలు పత్రాలు,1) బూతు లెవల్ ఏజెంట్ వ్యక్తి యొక్క పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మూడు. 2), ఓటర్ ఐడి జిరాక్స్.3) వ్యక్తి ప్రత్యక్షంగా హాజరై ఫారం పై సంతకం చేయాలి. 4)ఫోన్ నెంబరు5)బూతు సంఖ్య.6), వరుస సంఖ్య లు తదితర అంశాలు ఉంటాయి .

# బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్

● నూతన వివో బిల్డింగ్‌ల నిర్మాణ భూమి పూజ చేసిన నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరెడ్డి






**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట లో బాల వికాస వారు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, నూతన వివో బిల్డింగ్ ల భూమి పూజ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా విచ్చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి,మాదటి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్, అన్వర్, అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్య, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు,బొల్లెబోయిన సురేష్,లావుడ్యా రమేష్, ఏఈ పంచాయతీరాజ్ రాజ్ కుమార్, ఏపిఎం కిరణ్ కుమార్, సీసీ మంజుల రవి, ఏకాంబరం, కాంతయ్య, మోహన్ బాబు,వివోఏలు సాగర్ స్వప్న,అధ్యక్షులు శకుంతల రాధిక,అకౌంటెంట్ శ్వేత పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అకినపెల్లి మౌనిక -సుమన్ ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశనికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేసిన నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్, జిల్లా కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి, మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్య, యూత్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు, పసునూరి లక్ష్మి నారాయణ దొమ్మటి నారాయణ బొల్లెబోయిన సురేష్ లావుడ్యా రమేష్, తరుణ్ పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా జగన్‌ను కలిసిన ఒంటిమిట్ట అర్చకులు

● టీటీడీ షోకాజ్ నోటీసులు జారీ



**తొలి అక్షరం/ఒంటిమిట్ట ఏప్రిల్ 23:-** కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయానికి చెందిన ముగ్గురు అర్చకులు చిక్కుల్లో పడ్డారు. ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడం వివాదాస్పదమైంది. పులివెందుల వెళ్లిన అర్చకులు ఎ.శ్రావణ్‌కుమార్, వీణా మనోజ్‌కుమార్, కె.పార్థసారథి.. జగన్‌కు వేద ఆశీర్వచనం పలకడమే కాకుండా, స్వామివారి శేష వస్త్రం, తోమాల, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన టీటీడీ ఉప కార్యనిర్వహణాధికారి ఎ.ప్రశాంతి.. నిబంధనల ఉల్లంఘన కింద వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని అర్చకులను ఆదేశించారు.

# ఖాజీపల్లెలో అక్రమ నీటి కనెక్షన్లపై ఉక్కుపాదం

- తొలగిస్తామని అధికారుల హెచ్చరిక



**తొలి అక్షరం/సిద్దవటం ఏప్రిల్ 23:-** మండలంలోని టక్కోలి గ్రామపంచాయతీ ఖాజీపల్లెలో త్రాగునీటి పైపులను కట్ చేసి, అక్రమంగా పొలాలకు కనెక్షన్లు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం గ్రామంలో పర్యటించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచినీటిని వృధా చేయకుండా అవసరానికే వాడాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ సహకారంతో దెబ్బతిన్న పైపులను గుర్తించి మరమ్మ త్తులు చేస్తామని, అక్రమ కనెక్షన్లపై విచారణ జరిపి నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిని వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేత నిమ్మకాయల జగన్ మోహన్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులకు, మెడల్స్ పంపిణి

**తొలి అక్షరం/కె.వి పల్లి ఏప్రిల్ 23:-** సెన్సెస్ 2027 సంబంధించి కె.వి పల్లె ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన మరియు డ్రాయింగ్ విభాగ పోటీల్లో పాల్గొని మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాలు పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాషా, ప్రిన్సిపాల్ శీను నాయక్,చైర్మన్ రెడ్డి భాషా మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ చెన్నూరు బాలాజీ మెడల్స్ ప్రధానం చేశారు. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాషా మాట్లాడుతూ జనాభా లెక్కల మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని,ప్రతి ఒక్కరు దీనిలో పాల్గొనాలని,స్వీయ జనగణన అందరూ చేసుకోవాలని, సెన్సెస్ 2027 విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కొనియాడారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఏంఎల్ఏకీ వినతి పత్రాన్ని అందించిన సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యులు ఈ గురువారం ఉదయం ఏం ఎల్ ఏ గారి నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగినది. గిరాయ గుట్ట తండా లోనీ వివిధ వాడలో సి సి రోడ్లు మరియు అండర్ డ్రైనేజీ మోరీలు అలాగే నాగర్ల గడ్డ తండా లోని వివిధ వాడలలోని అండర్ డ్రైనేజీ మోరీలు మరియు సి సి రోడ్లు గ్రామ పంచాయతీ భవనం శాంక్షన్ చెయ్యగలరని అడుగగా దానికి శంకరన్న గారు సానుకూలంగా ప్రతిస్పందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, సరిత నరేష్ బాబు, సరిత కిషన్ సీనియర్ నాయకులు డాక్టర్ రవి, శ్రీను, బాలు, మంగులాల్ , పరమేశ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 24 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- ప్రతి ఒక్కరూ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి
- వివరాలు వెల్లడించిన డీవైఎస్ఓ కొత్త ప్రశాంత్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఈనెల 24 నుంచి జూన్ 7వ తేదీ వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా యువజన,క్రీడా అధికారి (డీవైఎస్ఓ) కొత్త ప్రశాంత్ తెలిపారు.రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ ఎ టి జి) ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే "వార్షిక వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు2026" జిల్లాలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ శిబిరాలు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉదయం,సాయంత్రం వేళలో జరుగుతాయని చెప్పారు.క్రీడలపై ఆసక్తి ఉన్న బాలబాలికలు' https./satgasc.telangana.gov. in' ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.నమోదు కోసం అధికారిక వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయాలని తెలిపారు.పట్టణ శిబిరాల్లో పాల్గొనే వారికి నిర్ణయించిన ఫీజులు వర్తిస్తాయని,గ్రామీణ శిబిరాల్లో మాత్రం ఎలాంటి ఫీజు ఉండదని స్పష్టం చేశారు.అయితే గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి అని పేర్కొన్నారు.క్రీడా సదుపాయాల మెరుగుదల కోసం నమోదు ఫీజులను వినియోగించనున్నట్లు చెప్పారు.జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కోరారు.ఇతర వివరాలకు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలోని కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా యువజన,క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ తెలిపారు

# న్యూ భాగ్యనగర్ కాలనీలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కాలనీ అధ్యక్షుడుగా మంచిరేవుల అశోక్ ఎన్నిక**

**హాజరైన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, ఏడో వాడు కౌన్సిలర్ ప్రవీణ్**

**నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించిన కాలనీవాసులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** షాద్ నగర్ పట్టణం న్యూ భాగ్యనగర్, కళ్యాణ్ నగర్ డాక్టర్ కాలనీ వాసులు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం కాలనీవాసుల సమక్షంలో జరిగిన కమిటీ సభ్యుల ఎన్నికలో కాలనీ అధ్యక్షుడుగా మంచిరేవుల అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్ హాజరయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా శేఖర్, ప్రధాన కార్యదర్శి నరేష్, ట్రెజరర్ శివ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, కౌన్సిలర్ ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ...నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలుపుతూ కాలనీ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. కాలనీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని వెల్లడించారు. కాలనీలో ఉండే సమస్యలకు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కాలనీ అధ్యక్షుడు మంచిరేవుల అశోక్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, కౌన్సిలర్ ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు వస్తే కాలనీ కౌన్సిలర్ అదే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించి కాలనీ ను అభివృద్ధి చేసుకోవా లని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు శ్రీ భగీరథ మహర్షి

- షాద్‌నగర్‌లో ఘనంగా భగీరథ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** కార్యదక్షత, కఠోర దీక్ష, సడలని ఆత్మవిశ్వాసంతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహనీయుడు శ్రీ సగర భగీరథ మహర్షి అని సగర సంఘం నాయకులు కొనియాడారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని 6వ వార్డు హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి నారాయణ రావు వేద మంత్రుచ్చరణలతో మహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహించిన అనంతరం పలువురు మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... **నేటి తరానికి స్ఫూర్తిదాత** కృతయుగం నుండి నేటి కలియుగం వరకు కార్యసాధకుడిగా చరిత్ర పుటల్లో నిలిచిన భగీరథ మహర్షి, యావత్ సగర జాతికి కుల గురువు కావడం మనందరి అదృష్టమని అన్నారు. గంగను ధరణికి తెచ్చేందుకు ఆయన చేసిన అలుపెరుగని పోరాటం నేటి యువతకు ఒక గొప్ప పాఠం అన్నారు. ఆ పట్టుదలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి అని వారు పేర్కొన్నారు. **ఐక్యతతోనే అభివృద్ధి** మహర్షి ఆశయాలకు అనుగుణంగా సగర బిడ్డలందరూ విద్యా, ఆర్థిక రంగాల్లో రాణించాలని, మనమందరం ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ప్రభుత్వాలు కూడా సగర కులస్తుల సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించి, రాజకీయంగా గుర్తింపునివ్వాలన్నారు. ప్రతి ఏటా భగీరథ మహర్షి జయంతిని కేవలం ఒక ఉత్సవంగానే కాకుండా, సేవా కార్యక్రమాలకు వేదికగా మార్చుకోవాలన్నారు. పేద విద్యార్థులకు తోడ్పాటునందించడం, సామాజిక చైతన్యం కల్పించడం మన బాధ్యత అన్నారు. 'భగీరథ మహర్షి అమర్ రహే' అంటూ చేసిన నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో సగర సంఘం ముఖ్య నాయకులు మల్లేష్ సాగర్, కృష్ణ సాగర్, చందు సాగర్, సురేష్ సాగర్, శ్రవణ్ సాగర్, ఏకనాథ్ సాగర్, అభిషేక్ సాగర్, స్వామి సాగర్, వెంకట్ దాస్ సాగర్, బాస రాజేందర్, పెద్ద సంఖ్యలో సగర కుల బాంధవులు పాల్గొన్నారు.

# బుర్గులలో వైభవంగా 'ప్రగతి పోషణ మహోత్సవం

**35 మంది గర్భిణులకు సీమంతం, 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం**

**ముఖ్య అతిథులుగా హాజరైన డా. ఆలోక్ అగర్వాల్, సీతా దయాకర్ రెడ్డి**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23:** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రగతి వెల్ఫేర్ సొసైటీ చేపట్టిన 'ప్రగతి పోషణ మహోత్సవం' ఉమ్మడి బుర్గుల గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఆలోక్ అగర్వాల్ విశిష్ట అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీజీఎస్‌సీపీసీఆర్ సభ్యులు సీతా దయాకర్ రెడ్డి, జిల్లా మహిళా అభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 35 మంది గర్భిణీ స్త్రీలకు సొసైటీ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించి, వారికి పండ్లు, పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. అలాగే 35 మంది చిన్నారులకు అన్నప్రాశన, 50 మంది పిల్లలకు విద్యాభ్యాసం ప్రారంభోత్సవంగా అక్షరాభ్యాసం చేయించారు. 0-6 సంవత్సరాల పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలని, అంగన్‌వాడీ సేవలపై అవగాహన పెంచుకోవాలని వక్తలు సూచించారు. జీరో మాల్న్యూట్రిషన్ హెడ్ ద్యాగ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు ప్రేమలత అగర్వాల్, బండి అపర్ణ, వచన్ కుమార్, మాజీ సీడీపీవో షబ్నం, ప్రస్తుత సీడీపీవో ఉదయ, సర్పంచ్ రాజా గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, వీరబద్రప్ప, జంగయ్య, డీఆర్‌డీఓ ఏపీవో అరుణ, యునైటెడ్ వే హైదరాబాద్ ప్రతినిధులు, ఆశా వర్కర్లు మరియు అంగన్‌వాడీ టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన కోఆర్డినేటర్ లావణ్య, మురళీ కృష్ణ, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**యువతను కాపాడటం అందరి బాధ్యత**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి,ఎస్పీ విక్రాంత్ పాటిల్.**



**తొలి అక్షరం/కర్నూలు ఏప్రిల్ 23:-** నషా ముక్త్ భారత్ ద్వారా యువతకు అవగాహన కల్పించి కర్నూలు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం పోలీస్ శాఖ ఈగల్ ఆధ్వర్యంలో నగరం లోని రాజ్ విహార్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా ఆల్కహాల్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, వీటి కారణంగా అనేక మంది యువకుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకుంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్న ఉదాహరణలు మన ముందున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్‌కు బానిసైన వారికి పునరావాసం కల్పించేందుకు డీ-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, సైకియాట్రిస్టుల ద్వారా చికిత్స అందిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, వారి అలవాట్లు ఎలా ఉన్నాయో గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపించినప్పుడు వెంటనే స్పందించి సరైన మార్గంలో నడిపించాలని కోరారు. దేశవ్యాప్తంగా సుమారు 16 కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్న కలెక్టర్, ఈ సమస్యను ఎదుర్కొనడం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రభుత్వం కూడా పాఠశాల స్థాయిలో యోగా, ధ్యానం, నైతిక విలువలపై అవగాహన కల్పిస్తూ యువతను సరైన దిశలో నడిపించే ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు.మాదకద్రవ్యాల నిర్మూలన ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాను పూర్తిగా మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజానికి కూడా తీవ్రమైన హానిని కలిగిస్తుందని తెలిపారు. అవగాహనతోనే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుం దని పేర్కొన్నారు.."నషా ముక్త్ భారత్" లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఈగల్ ఎస్సై సుజన్ కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం..

**- రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం కోశాధికారి ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం..**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 23 :** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం కోశాధికారి ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు ఆ దిశగా అధికారిక జీవో జారీ చేయడం ఆనందదాయకమన్నారు. ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ దశాబ్దాలుగా ఆర్యవైశ్యులు కోరుతున్న విన్నపాన్ని మన్నించి, అమ్మవారి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా గుర్తించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో సంతోషం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవించిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో అమ్మవారి జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో మరింత వైభవంగా జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అలసత్వం వహిస్తే సహించేది లేదు... నేర నియంత్రణే లక్ష్యం




**తొలి అక్షరం/కర్నూలు ఏప్రిల్ 23:-** నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూజిల్లాలో పోలీసు అధికారులు అలసత్వం వహించకుండా గట్టిగా పని చేయాలన్నారు. గట్టిగా పని చేయకపోతే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రొబేషనరీ ఎస్సైలు ప్రొబేషనరీ పిరియడ్ లో బాగా పని చేయాలన్నారు. డయల్ 112 కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే పోలీసు ఉద్యోగానికే సమస్యలు వస్తాయన్నారు. డిజిపి ఛీఫ్ ఆఫీస్ నుండి మానిటరింగ్ చేస్తుంటారన్నారు. సిసియస్ పోలీసుల పని తీరు గురించి ఆరా తీశారు. నేర పరిశోధన కు బాగా కృషి చేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసు బృందాలు మొబైల్ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల వేలి ముద్రలు సేకరించాలన్నారు. రాత్రి గస్తీ లు, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. పోలీసు బృందాలుగా ఏర్పడి పకడ్బందీగా తనిఖీలు చేయాలన్నారు.పీజీఆర్ఎస్ పిటిషన్లను నిర్లక్ష్యం చేయకుండా, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారి పై పిడి యాక్ట్ లు నమోదు చేయాలన్నారు. పోక్సో కేసులలో 60 రోజుల లోపు చార్జ్ షీట్ లు నమోదు చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినంది ంచారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మ్యాక్స్‌వెల్ రికార్డ్ బ్రేక్ చేసిన వైభవ్



రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో రికార్డుల మీద రికార్డులను తన ఖాతాలో వేసుకుంటున్నాడు. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో 8 పరుగులకే పెవిలియన్ చేరినప్పటికీ వైభవ్ తన పేరిట పలు రికార్డులు లిఖించుకున్నాడు. అతడితోపాటు జట్టు స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఓ అరుదైన ఘనత అందుకున్నాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్‌కు ఘనమైన ఆరంభం దక్కలేదు. జైస్వాల్ వేగంగా ఆడినా, లీగ్‌లో తొలిసారి వైభవ్ ఇబ్బంది పడ్డాడు. 11 బంతులు ఎదుర్కొని కేవలం 8 పరుగులే చేశాడు. అతడిని మొహ్సిన్ ఖాన్ పెవిలియన్‌కు చేర్చాడు. అయితే 2 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్దే వైభవ్ సూపర్ రికార్డు సాధించాడు. గతేడాది ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఈ చిచ్చరపిడుగు 500 పరుగుల మైలురాయి అందుకున్నాడు. అతడు కేవలం 237 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ఈ మైల్‌స్టోన్ సాధించిన బ్యాటర్‌గా అరుదైన ఘతన సాధించాడు. ఈ క్రమంలోనే స్టార్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ రికార్డ్‌ను వైభవ్ బద్దలుకొట్టాడు. 500 పరుగులు పూర్తి చేసేందుకు మ్యాక్స్‌వెల్ 260 బంతులు తీసుకున్నాడు. ఈ మ్యాచ్ ఆడిన నాటికి వైభవ్ వయసు 15ఏళ్ల 26 రోజులు. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో 500 రన్స్ పూర్తి చేసుకున్న అత్యంత పిన్న వయస్కుడిగానూ వైభవ్ రికార్డు కొట్టాడు. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఎయిడెన్ మార్‌క్రమ్ సహా, మయంక్ యాదవ్, మోహ్సిన్ ఖాన్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. మొత్తం నాలుగు ఓవర్ల కోటాలో ఒక మెయిడెన్ సహా 20 రన్స్ ఇచ్చి 3 వికెట్లు దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. ఇదివరకు యుజ్వేంద్ర చాహల్ (66 వికెట్లు) పేరిట ఈ రికార్డు ఉంది. తాజాగా ఆర్చర్ ఆ రికార్డ్‌ను అధిగమించాడు.

# 2028 ఒలింపిక్స్‌లో అధికారికంగా క్రికెట్

ప్రపంచంలో రెండో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ, ఒలింపిక్ వేదికపై కనిపించి దశాబ్దాలు దాటిపోయింది. చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. సరిగా 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల్లో మళ్లీ మెరవబోతోంది. 2023 అక్టోబర్‌లో ముంబైలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ 2028 నిర్వాహకులు క్రికెట్ పోటీల కోసం దక్షిణ కాలిఫోర్నియాలోని పామోనాలో ఉన్న ఫెయిర్ గ్రౌండ్స్‌ను వేదికగా ఎంపిక చేశారు. ఈ చారిత్రక మైదానంలో బుధవారం నాడు స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ స్టేడియం సుమారు పదివేల కంటే ఎక్కువ మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యంతో నిర్మించబోతున్నారు. అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన ఈ ప్రీమియర్ క్రికెట్ స్టేడియం పురుషుల, మహిళల పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నిర్మాణ పనుల ప్రారంభాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఒక మైలురాయిగా అభివర్ణించింది. ఒలింపిక్ చరిత్రలో తొలిసారిగా ఒక క్రీడ మ్యాచ్ సమయాలను భారతీయ ప్రామాణిక సమయానికి అనుగుణంగా రూపొందించడం విశేషం. భారత ఉపఖండంలోని వంద కోట్లకు పైగా ఉన్న క్రికెట్ అభిమానులను ఆకర్షించేందుకు నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ స్థానిక కాలమానం ప్రకారం మ్యాచ్‌లు ఉదయం 9 గంటలకు, సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రారంభమవుతాయి. ఇది భారత కాలమాన ప్రకారం



వరుసగా రాత్రి 9.30 గంటలకు, ఉదయం 7 గంటలకు అవుతుంది. ఈ సమయాలు భారత టీవీ ప్రేక్షకులకు, డిజిటల్ వీక్షకులకు అత్యంత అనుకూలమైనవి. సాధారణంగా ఒలింపిక్స్ క్రీడల్లో కాంస్య పతక పోరు ముగిసిన తర్వాతే స్వర్ణ పతక పోరు జరుగుతుంది. కానీ క్రికెట్ విషయంలో ఈ సంప్రదాయాన్ని పక్కన పెట్టి, స్వర్ణ పతక మ్యాచ్‌ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య నిర్వహించాలని నిర్ణయించారు. ఇది భారత్ ప్రైమ్‌కు సరిగా సరిపోతుంది. భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుందని నమ్మకంతోనే వీక్షకుల సంఖ్యను పెంచుకోవడానికి నిర్వాహకులు ఈ మార్పులు చేసినట్టు తెలుస్తోంది. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ అత్యంత వేగవంతమైన టీ 20 ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. పురుషుల, మహిళల విభాగాల్లో చెరో ఆరు జట్లు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటాయి క్రికెట్ ఒలింపిక్స్‌లో చేర్చడం ద్వారా కొత్త దేశాలకు ఈ క్రీడను విస్తరించవచ్చని ఐసీసీ భావిస్తోంది. ఇప్పటికే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో టీ20 ఫార్మాట్ విజయవంతమైంది. ఐసీసీ ఛైర్మన్ జైషా ఈ పరిణామాలపై సంతోషం వ్యక్తం చేశారు. వేదికల ప్రకటన అనేది ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనానికి పడిన తొలి అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఐఓసీతో కలిసి క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒలింపిక్ ఉద్యమంలో భాగం కావడం వల్ల క్రికెట్‌కు వివిధ దేశాల ప్రభుత్వాల నుంచి మరింత నిధులు , మద్దతు లభిస్తుందని ఐసీసీ పేర్కొంది. అమెరికా క్రీడా అభిమానులు హోమ్ రన్‌లు, లాంగ్ బాల్స్‌ను ఇష్టపడతారని, క్రికెట్‌లో ఇవి పుష్కలంగా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒలింపిక్స్ ద్వారా అమెరికన్లకు క్రికెట్ పట్ల ఆసక్తి పెరుగుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. 2028లో క్రికెట్‌తోపాటు బేస్ బాల్/ సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్, స్క్వాష్ వంటి క్రీడలు కూడా కొత్తగా చేరాయి. భారత్ , ఉపఖండం కోసం మీడియా హక్కుల విక్రయం విషయంలో నిర్వాహకులు మూడు రకాల ప్యాకేజీలు సిద్ధం చేశారు. మల్టీప్లాట్‌ఫామ్, టీవీ ఓన్లీ, డిజిటల్ ఓన్లీ. దీని ద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# ధోనీ వల్లే స్టేడియాలు పసుపు మయం

### - చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్



దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ వల్లే తాము ఎక్కడికి వెళ్లినా స్టేడియాలు పసుపు మయం అవుతున్నాయని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అన్నాడు. దురదృష్టవశాత్తు ఆయన ఆడటం లేదని, కానీ ఈ క్రేజ్ సృష్టికర్త ధోనీనే అని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సీఎస్కే టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన రుతురాజ్ గైక్వాడ్‌ను ముంబైలో సీఎస్కే క్రేజ్ గురించి హోస్ట్ ప్రశ్నించాడు. ధోనీ వల్లే ఈ క్రేజ్ అని గైక్వాడ్ బదులిచ్చాడు. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకోవాలనుకున్నామని గైక్వాడ్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. కానీ ఇది 50-50 నిర్ణయమే. పిచ్ బాగుంది. వాంఖడేలో ముందుగా బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా మెరుగైన ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. కాబట్టి మొదట బ్యాటింగ్ చేసినా సరే అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం కీలకం. మేం మెరుగైన ప్రదర్శనే చేస్తున్నాం. కానీ కీలక సమయాల్లో అవకాశాలను చేజార్చుకుంటున్నాం. గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో కూడా మంచి ఆరంభం లభించింది.

# ఈ అవార్డు గుజరాత్ మంత్రికి అంకితమిస్తున్నా- రవీంద్ర జడేజా



లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ భళా అనిపించింది. బ్యాటుతో తడబడ్డా బంతితో రాణించిన రాజస్థాన్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఆర్‌రౌండ్ ప్రదర్శనతో రాణించి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అయితే ఈ అవార్డును అతడు 'గుజరాత్ విద్యాశాఖ మంత్రి'కి అంకింతం ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం అవార్డ్ ప్రజెంటేషన్‌లో జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. జట్టు విజయంలో కీలకంగా మారినందుకు సంతోషంగా ఉందని చెప్పాడు. 'మ్యాచ్ గెలిపించినందుకు హ్యాపీగా ఉంది. అయితే అవార్డును నేను గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి డెడికేట్ చేస్తున్నా. ఎందుకంటే నేను ఇవాళ అద్భుతమైన ప్రదర్శన చేస్తానని ఆమె నిన్ననే నాతో చెప్పింది. ఆమెకు థాంక్స్' అని జడ్డూ పేర్కొన్నాడు. కాగా, ఆ మంత్రి ఎవరో కాదు జడేజా సతీమణి రివాబా జడేజానే!సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం జడేజాకు ఇది 17వసారి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ తరపున కాకుండా ఇతర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అవార్డు దక్కించుకోవడం మాత్రం ఇదే తొలిసారి. సీఎస్కేకు కాకుండా జడేజా ఇతర ఆయా జట్ల (రాజస్థాన్, కొచ్చి టస్కర్స్ కేరళ, గుజరాత్ లయన్స్)కు 75 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇక చెన్నై తరపున 186 మ్యాచ్‌ల్లో బరిలోకి దిగగా అందులో 16 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. లఖ్‌నవూతో మ్యాచ్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అంతగా సహకరించలేదు. టాపార్డర్ విఫలమైన వేళ జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలబడి స్కోర్ బోర్డును నడిపించాడు. 29 బంతులు ఆడిన జడ్డూ 43 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.




# వాంఖడేలో శతకంతో గర్జించిన శాంసన్ ..

### - ముంబై ముందు భారీ లక్ష్యం..!

వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్ (101 నాటౌట్) ఐపీఎల్‌లో దంచేస్తున్నాడు. వరసగా రెండో సెంచరీతో చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ స్కోరందించాడు. వాంఖడే స్టేడియంలో టాపార్డర్ విఫలమైనా.. పట్టుదలగా ఆడిన శాంసన్ ముంబై బౌలర్లకు చుక్కలు చూపించాడు. స్పిన్నర్ గజన్‌ఫర్(2-25), అశ్వనీ కుమార్(2-37) రెండేసి వికెట్లు తీసినా జోరు తగ్గించని సంజూ డెత్ ఓవర్లలో రెచ్చిపోయాడు. క్రిష్ భగత్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లతో శతకం అందుకోవడంతో పాటు చెన్నై స్కోర్ రెండొందలు దాటించాడు. టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. హార్దిక్ వేసిన రెండో ఓవర్లో రుతురాజ్ గైక్వాడ్(22) గట్టిగానే అరుసుకున్నాడు. రెండు ఫోర్లు, సిక్సర్‌తో దడ పుట్టించాడు. మరో ఎండ్‌లో సంజూ శాంసన్(101 నాటౌట్ : 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు) సైతం ఉతికేసినా.. ఫామ్ అందుకున్నట్టే కనిపించిన గైక్వాడ్.. గజన్‌ఫర్(2-25) బౌలింగ్‌లో సిక్సర్ కొట్టబోయి తిలక్ వర్మకు దొరికాడు. దాంతో, 32 వద్ద చెన్నై తొలి వికెట్ పడింది. అనంతరం శాంట్నర్ ఓవర్లో వరసగా రెండు ఫోర్లు బాదిన సర్ఫరాజ్ ఖాన్ (15) అనూహ్యంగా నాలుగో బంతికి బౌల్డయ్యాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే(5)ను గజన్‌ఫర్ బౌల్డ్ చేసి రెండో వికెట్ సాధించాడు.

# మూడో టీ20లోనూ భారత మహిళల జట్టు వరుసగా ఓటమి

సౌతాఫ్రికా పర్యటనలో భారత మహిళల జట్టు వరుసగా మూడో టీ20లోనూ ఓటమిపాలైంది. జొహెన్నస్‌బర్గ్ వేదికగా ఆతిథ్య సౌతాఫ్రికాతో తాజాగా జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఓడిపోయింది. టీమ్ఇండియా నిర్దేశించిన 193 పరుగుల భారీ టార్గెట్‌ను సఫారీ జట్టు కేవలం 1 వికెటే కోల్పోయి 16.3 ఓవర్లలోనే ఛేధించడం విశేషం. కెప్టెన్ లారా వోల్వార్ట్ (115 పరుగులు, 53 బంతుల్లో) సూపర్ సెంచరీతో అదరగొట్టగా, సున్ లస్ (64రి పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. దీంతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. భారత్ బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మాత్రమే వికెట్ తీయగలిగింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 192 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (64 పరుగులు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. స్మృతి మంధాన (37 పరుగులు) ఫర్వాలేదనిపించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, నదైన్ డి క్లర్క్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, తాజా విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను సౌతాఫ్రికా 3-0తో దక్కించుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్ఇండియా ఓడింది. ఇరుజట్ల మధ్య నామమాత్రపు నాలుగో టీ20 మ్యాచ్ ఏప్రిల్ 25న జరగాల్సి ఉంది. వాస్తవానికి ఈ పర్యటనలో భారత్ గత రెండు మ్యాచ్‌ల్లో కంటే ఈసారి బ్యాటింగ్‌లో మెరుగ్గా రాణించింది. సిరీస్ దక్కించుకోవాలంటే కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు మంధాన- షఫాలీ మంచి ఆరంభం ఇచ్చారు. వన్‌డౌన్‌లో జెమీమా రోడ్రిగ్స్ (0) విఫలమైనా, కెప్టెన్ హర్మన్ చెలరేగింది. ఓపెనర్లు ఇచ్చిన శుభారంభాన్ని కొనసాగిస్తూ జోరును ప్రదర్శించింది. 173.68 స్ట్రైక్ రేట్‌తో 66 రన్స్ చేసింది. చివర్లో రిచా ఘోష్ (18రి) కూడా బాగా ఆడింది. దీంతో భారత్ భారీ స్కోర్ చేసింది. ఇంతటి స్కోర్ చేయడంతో టీమ్ఇండియా



గెలుస్తుందని అనుకున్నారంతా. కానీ సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభం అయ్యాక అంచనాలు తారుమారయ్యాయి. ఓపెనర్లు వోల్వార్ట్, లుస్ రెచ్చిపోయారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ క్రమంలోనే వోల్వార్ట్ సెంచరీ, లుస్ హాఫ్ సెంచరీలు సాధించారు. వీళ్లు విధ్వంసం సృష్టించడంతో చాలా ముందే భారత్ ఓటమి ఖరారైంది. 15.3 ఓవర్ వద్ద ఎట్టకేలకు భారత్ తొలి వికెట్ తీసింది. సెంచరీ సాధించిన వోల్వార్ట్‌ను శ్రేయంక ఔట్ చేసింది. అప్పటికి సౌతాఫ్రికా స్కోర్ 183. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగనుంది. గతేడాది వన్డే ప్రపంచకప్ నెగ్గిన ఉత్సాహంలో భారత్ ఈ టోర్నీలో అడుగుపెట్టనుంది. టైటిల్ ఫేవరెట్‌గా దిగనున్న టీమ్ఇండియాకు ఆ టోర్నీ ముందు ఇలాంటి సిరీస్ ఆందోళన కలిగిస్తుంది. ఈ పర్యటనలో ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడగా, మూడింట్లోనూ భారత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడు 193 పరుగుల భారీ లక్ష్యాన్ని సైతం కాపాడుకోలేదు. కనీసం గట్టి పోటీ కూడా ఇవ్వలేదు. దీంతో వరల్డ్‌కప్ ముంగిట ఇలా అయితే ఎలా అంటూ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు!

# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం


## భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు




బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

------

# ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో 'అగధ'... మరో కీలక పాత్ర పరిచయం




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎమ్మెస్ రాజు డైరెక్షన్ లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేశారు. ఇందులో 'సింహా' అనే ముఖ్య పాత్రలో నటుడు శ్రవణ్ రెడ్డి నటిస్తుండగా, ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

ఈ పోస్టర్‌లో శ్రవణ్ రెడ్డి చీకటి నడుమ చేతిలో కాగడా పట్టుకుని ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతని చుట్టూ ఉన్న వాతావరణం, చూపుల్లోని తీవ్రత చూస్తుంటే.. రహస్యాన్ని ఛేదించే ప్రమాదకరమైన ప్రయాణంలో ఉన్న వ్యక్తిగా అతని పాత్ర ఉండబోతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎమ్మెస్ రాజు తన 'డర్టీ హరి' చిత్రంతో శ్రవణ్ రెడ్డిని తెలుగు తెరకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'మహాదేవి' పాత్రలో కామాక్షి భాస్కర్ల నటిస్తున్నారు. ఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. 85 రోజుల షూటింగ్, భారీ సెట్ వర్క్, 45 నిమిషాల నిడివి గల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని దర్శకుడు ఎమ్మెస్ రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది.



# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్

కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷-లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.

# నేను నోరు తెరిస్తే అంతే సంగతులు

## గీతామాధురి యూట్యూబ్ ఇంటర్వ్యూ



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు' అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే? ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

---------



# రాకా మూవీలో దీపికదే కీ రోల్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.